మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం
23 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

**- వెలుగుమట్ల కాలనీని నవంబర్ 21లోగా అన్ని మౌళిక వసతులతో ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేయాలి.**

**- ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన మంత్రి.**

**ఖమ్మం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**





ఖమ్మం నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్‌లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఖమ్మం నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై సమీక్షించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం పరిధిలోని అన్ని చెరువులను నింపేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బుగ్గవాగు ఎత్తిపోతల పథకం పనులు చాలా కాలంగా ఆలస్యమవుతున్నాయని, పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. బుగ్గవాగు నీటిని గ్రావిటీ ద్వారా ఏఏ కాలువలకు అందించవచ్చో పరిశీలించి, అవసరమైన అంచనాలను సవరించి సమర్పించాలని ఆదేశించారు. పనుల పురోగతికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు అందజేయాలని తెలిపారు. మున్నేరు రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి భూసేకరణకు అవసరమైన 10-ఏ మినహాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పనుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించే ధోరణిని మార్చుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా బాధ్యతతో పనిచేయాలని అన్నారు. డ్రైనేజీ డిజైన్లు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ లేఅవుట్‌ను త్వరగా తుది రూపంలో సిద్ధం చేయాలని, వచ్చే వర్షాకాలం లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సాగునీరు, త్రాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అన్నారు. గోదావరి జలాలను సక్రమంగా ప్రణాళిక చేసుకుని వినియోగించాలని, ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 15 వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలువలు, షట్టర్లు, నీటి మట్టాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వచ్చే సీజన్ నుంచి అన్ని నిర్వహణ పనులను వేసవిలోనే పూర్తి చేయాలని ఆదేశించారు. త్రాగునీటినీ జాగ్రత్తగా వినియోగించాలని, నీటి విడుదల సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని మంత్రి సూచించారు. ఎక్కడా నీటి లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలని, అవసరమైతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకునే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

రోడ్లపై ఎలాంటి ఆక్రమణలు ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. కేబుల్ బ్రిడ్జి పనులకు మరో నెల రోజుల సమయం మాత్రమే ఉన్నందున పనులను త్వరగా పూర్తి చేయాలని, నవంబర్‌లో హ్యాండోవర్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హ్యామ్ రోడ్లలో ప్రస్తుతం మంజూరైన బలోపేత పనులు అవసరం లేదని, నాలుగు లేన్ల రహదారి విస్తరణను ఇల్లందు వరకు చేపట్టేలా అవసరమైన అంచనాలను సవరించాలని సూచించారు. మెడికల్ కళాశాల హాస్టల్, అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి కేబుల్ బ్రిడ్జితో పాటు ప్రారంభించేలా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంజూరైన అన్ని పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించేలా సెప్టెంబర్ నెలాఖరులోగా టెండర్లు, ఇతర పత్రాల ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అక్టోబర్ నుంచి జూన్ వరకు అనుకూలమైన పనుల సీజన్‌ను పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని తెలిపారు. వచ్చే రబీ సీజన్‌కు వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటి నుంచే పంటల ప్రణాళిక సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత లేకపోవడం, కాలువల ద్వారా సాగునీటి పరిస్థితి, భూగర్భ జలాల లభ్యత, విద్యుత్ సరఫరా వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని తెలిపారు. సెప్టెంబర్ నెలాఖరులోగా ప్రత్యామ్నాయ రబీ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని, అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితులను అనుకూలంగా వినియోగించుకుని ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా పెంచాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేసి ఇళ్లను మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యత, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న వారికి తదుపరి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అర్హులైన వారికే ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వెలుగుమట్ల కాలనీలోని అన్ని ఇళ్లను నవంబర్ 21లోగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం, విద్యుత్ లైన్లు, డ్రైనేజీ తదితర అన్ని మౌళిక వసతుల పనులను పూర్తి చేసి కాలనీని ఆదర్శ కాలనీగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసేలా ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనను అనుసంధానం చేయాలని, మున్సిపల్ శాఖతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖమ్మం నగరానికి వచ్చే పదేళ్లలో అవసరమయ్యే విద్యుత్‌ను అంచనా వేసి సబ్‌స్టేషన్లను ప్రణాళిక చేయాలని మంత్రి సూచించారు. ముఖ్యమైన ప్రాంతాల్లో విద్యుత్ కేబుళ్లతో పాటు అవసరమైన ఇతర కేబుళ్లను భూగర్భంలో ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. రహదారి విస్తరణ, భూగర్భ కేబుళ్లు, తదితర పనులను అన్ని శాఖల సమన్వయంతో చేపట్టాలని ఆదేశించారు. గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు దశల వారీగా సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేసి అవసరమైన పనులను చేపట్టాలని, అన్ని రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో కనీస మౌళిక వసతులు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఖమ్మంలోని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వచ్చే జూన్ లోగా పూర్తి చేయాలని, రాష్ట్రంలో తొలి యంగ్ ఇండియా స్కూల్‌గా ఖమ్మం పాఠశాలను ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మంలో షాదీఖానా నిర్మాణానికి అనువైన స్థలాన్ని, హరిత భవన్‌కు అవసరమైన స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపాలని రెవెన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. కమ్యూనిటీ అసోసియేషన్లకు భూమి కేటాయింపులను ఒకే ప్రాంతంలో చేపట్టేలా స్థలాన్ని గుర్తించి అవసరమైన కేటాయింపులు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మంచుకొండ ఎత్తిపోతల పథకం పరిధిలోని చెరువులను నింపుతున్నట్లు తెలిపారు. మున్నేరు రక్షణ గోడ మిగిలిన పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో హ్యామ్ రోడ్లకు సంబంధించి 10 పనులకు రూ.36.60 కోట్ల మంజూరు లభించిందని, టెండర్ ప్రక్రియ పూర్తయిందని, నెల రోజుల్లో పనులు ప్రారంభిస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నియోజకవర్గంలో ఏడు కొత్త సబ్‌స్టేషన్లు ప్రతిపాదించామని, వాటికి అవసరమైన భూములు కేటాయించామని కలెక్టర్ తెలిపారు. భూగర్భ విద్యుత్ కేబుళ్ల ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఈ సీజన్‌లో జిల్లాలోని 20 మండలాల్లో వర్షపాతం లోటు ఉన్నప్పటికీ గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం కేవలం 7 వేల ఎకరాలు మాత్రమే తగ్గిందని తెలిపారు. పెసర సాగు విస్తీర్ణం పెరిగిందని, ఈ ఏడాది అదనంగా 5 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టినట్లు వివరించారు. ఖమ్మం ఖిల్లా రోప్‌వే దిగువ స్టేషన్ పనులు కొనసాగుతున్నాయని, 2027 మార్చి నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో మంజూరైన 137 పనుల్లో 54 పనులు పూర్తయ్యాయని, మరో 54 పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. నీటి నిల్వ సమస్యలను పరిష్కరించామని, ప్రధాన రహదారులపై యంత్రాలతో స్వీపింగ్ నిర్వహించడం ద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని వివరించారు. ఈ సమీక్షలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

# ప్రజా పరిపాలనను మరిచి కాలయాపన చేస్తోంది:

**- బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు.**

**చర్ల సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు విమర్శించారు. ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయ వివాదాలు, పరస్పర విమర్శలతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజల అవసరాలకు ఉపయోగపడేలా పాలన సాగించాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని అన్నారు. రాష్ట్రంలో రైతులు సాగునీరు, విద్యుత్, ఎరువులు, వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తాతారావు పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రైతు సంక్షేమానికి సంబంధించిన పథకాల అమలుపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద నిధులు విడుదల చేసినట్లు అధికారికంగా ప్రకటించింది.

నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉద్యోగ నియామక ప్రకటనలు, నిరుద్యోగ భృతి వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులకు సామాజిక భద్రతా పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2026--27 రాష్ట్ర బడ్జెట్‌లో సామాజిక భద్రతా పింఛన్ల కోసం ప్రభుత్వం కేటాయింపులు చేసినట్లు పీఆర్ఎస్ బడ్జెట్ విశ్లేషణ పేర్కొంది. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని తాతారావు అన్నారు. పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల వేతన సవరణ, కరవు భత్యం, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రయోజనాలపై కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల విద్యకు ఆటంకాలు కలగకుండా చూడాలని అన్నారు. ఆటో డ్రైవర్లు, రైతులు, మహిళలు, యువత, పేదలు, ఉద్యోగులు తదితర వర్గాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యత ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ తదితర పథకాలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని తాతారావు డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలుపై బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతోందని తాజా రాజకీయ పరిణామాలు కూడా సూచిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వం రాజకీయ విమర్శలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని దొడ్డి తాతారావు కోరారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు.

## ఏదులాపురం ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి మంత్రి పొంగిలేటి.



**ఖమ్మం రూరల్ సెప్టెంబర్ 22 మీ వార్త ఆర్ సి:**

రూరల్ మండలం నాణ్యతలో రాజీ పడొద్దు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ పనుల ఆకస్మిక తనిఖీ ఏదులాపురం మున్సిపాలిటీలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద గల తరుణి హట్ ప్రాంగణంలో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల భవన నిర్మాణ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని, నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ భవన సముదాయం అందుబాటులోకి వస్తే.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ఒకే చోట లభిస్తాయని, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు తోట వీరభద్రం, పలువురు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల సమస్యల పరిష్కారానికి శోభారాణి చొరవ.

**చర్ల సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**





చర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 84, 83 పెద్దమిడిసిలేరు పోలింగ్ బూత్‌ల పరిధితో పాటు మండలంలోని పలువురు ఓటర్లకు జారీ చేసిన నోటీసులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాల్లో ఉన్న తప్పొప్పులు, చిరునామా మార్పులు, పేర్ల చేర్పులు, తల్లిదండ్రులు పిల్లల వయస్సుల్లో ఉన్న తేడాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. నోటీసులు అందుకున్న ఓటర్లను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఓటర్ల వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా అధికారులు సమగ్రంగా పరిశీలించి అవసరమైన సవరణలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తేగడ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ చర్ల మండల నాయకురాలు మిడియం శోభారాణి పాల్గొని ఓటర్ల సమస్యలను పర్యవేక్షించారు.

## ఆర్యవైశ్య ఆధ్వర్యంలో కోనేరు ఆంజనేయ స్వామి దేవాలయంలో గణేష్ మండపం ప్రత్యేక ఏర్పాట్లు.



**నేలకొండపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ఆర్ సి:**

నేలకొండపల్లి కోనేరు ఆంజనేయస్వామి దేవాలయంలో నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో గణేష్ మండపం ఏర్పాటు చేయడం జరిగినది ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలతో భక్తులకు ఉదయం సాయంత్రం 300 మంది భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయడం జరుగుతున్నది నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు ఈరోజు రేగూరి వాసవి హనుమంతరావు కుమార్తె అల్లుడు పారేపల్లి తేజ వెంకట సీతారాం సాయి స్నేహిత దంపతులు దేవరశెట్టి లక్ష్మణరావు ఉదయలక్ష్మి దంపతులు స్వామివార్లకు అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య మహిళలు 108 ప్రసాదాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షులు రేగూరి హనుమంతరావు ప్రధాన కార్యదర్శి కొత్త వేణుబాబు, మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్ ,కమిటీ సభ్యులు అయ్యప్ప శ్రీను, రాయపూడి శ్రీను, కనుమలపూడి శ్రీధర్, బుస శీను, భవనాసి వెంకటేశ్వరరావు, కొత్త క్రాంతి కిరణ్, అత్తులూరి సుబ్బయ్య, రేగూరి వాసవి, దోసపాటి కల్పన, దోసపాటి ఉషారాణి, కొత్త కరుణ, కొత్త భవాని, గెల్లా సువర్ణ, నాగలక్ష్మి, వసంత, సుమారు 100 మంది ఆర్యవైశ్య మహిళలు ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు భక్తులు పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పట్టణ అధ్యక్షులు రేగురి హనుమంతరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## వైద్యాధికారి డా. హారిక ఆధ్వర్యంలో రాళ్లపురంలో ఆరోగ్య శిబిరం.

**చర్ల సెప్టెంబర్ 22: మీ వార్త ప్రతినిధి:**





చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. హారిక ఆధ్వర్యంలో మంగళవారం మారుమూల ప్రాంతమైన రాళ్లపురం గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సేవలు అందించారు. ఒకరు జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించడంతో రక్త నమూనాలు సేకరించి అవసరమైన వైద్యం అందించారు. ఈ సందర్భంగా డా. హారిక మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఎవరికైనా జ్వరం లేదా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆశా కార్యకర్తలకు సమాచారం అందించాలని, సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం గ్రామంలోని పాఠశాలను సందర్శించిన వైద్య సిబ్బంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. అలాగే డా. హారిక ఆదేశాల మేరకు ఉప్పరిగూడెం, పాత చర్ల, రామానుజపురం, లింగాపురంపాడు గ్రామాల్లో కూడా ఆరోగ్య శిబిరాలు నిర్వహించి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు రాంప్రసాద్, మలేరియా సాంకేతిక పర్యవేక్షకుడు రామకృష్ణ, ఆరోగ్య సహాయకులు ధర్మారావు, స్వరూప, ఆశా కార్యకర్తలు భద్రమ్మ, రంగమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ నివాస గృహాలలో వరసిద్ధి వినాయకుని మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.





**భద్రాచలం సెప్టెంబర్ 22 మన మీ వార్త:**

హిందువులు ఏ శుభకార్యం తలపెట్టిన మొట్టమొదటిగా పూజించేది విఘ్నేశ్వరునని తొలి పూజలు అందుకొనే వినాయకుడు విఘ్నాలను తొలగించే దేవుడని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలోని ఉద్యోగులు నివాసం ఉంటున్న సముదాయంలో వరసిద్ధి వినాయక గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు వరసిద్ధి వినాయక గణపతి భక్తమండలి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వరసిద్ధి వినాయకునికి తన కుమారుడు అదృత్ హేవన్ తో కలిసి పూజలు చేసి భక్తులందరికీ భోజనాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అందరూ భక్తి భావంతో కలిసిమెలిసి ఉండే విధంగా కుల మతాలకు తావు లేకుండా ఉండడం కోసమే ఈ పండుగలు జరుపుకుంటామని,తొమ్మిది రోజులపాటు విశేష పూజలు నిర్వహించి ప్రతిరోజు చిన్నపిల్లలతో మొదలుకొని పెద్దల వరకు ఉత్సాహంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఐటీడీఏ నివాస గృహ సముదాయం చాలా సందడితో కనువిందు చేయించిన మహిళలకు మరియు చిన్నారులకు అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ముఖ్యంగా ఐటీడీఏ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది అందరూ ఐకమత్యంతో ఉండడం వలన ఇటువంటి కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని,మహిళ ఉద్యోగులను మాత్రం తప్పనిసరిగా అభినందించాల్సి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన ఆర్సిఓ గురుకులం అరుణకుమారి ఏటీడీవోలు చంద్రమోహన్ రాధమ్మ మరియు ఐటీడీఏ విభాగంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల భద్రతపై మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.



**సత్తుపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ఆర్ సి:** సత్తుపల్లి మున్సిపాలిటీ కార్యాలయం పక్కనే ఉన్న ఎస్టీ బాలికల హాస్టల్, బాలుర హాస్టల్‌కు వెళ్లే ప్రధాన దారి రాత్రి వేళల్లో సరైన వీధి దీపాలు లేక పూర్తిగా చీకటిగా మారుతోంది. హాస్టల్ విద్యార్థులు రాత్రి సమయంలో బయటకు రావాల్సి వచ్చినప్పుడు చీకటి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఏదైనా విషపూరిత జంతువులు లేదా ఇతర ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో హాస్టల్ నుంచి బయటకు రావడం కూడా కష్టంగా మారుతోంది.విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హాస్టల్‌కు వెళ్లే దారిలో వెంటనే తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని సత్తుపల్లి మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నాం.విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించి, వారు ప్రశాంతంగా చదువుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకునేలా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలి.

# మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన చికిత్స.

- నెల రోజుల్లోనే పదే పదే రక్తం ఎక్కించాల్సిన పరిస్థితి.
- 64 ఏళ్ళ వ్యక్తికి తీవ్రమైన రక్త కణాల సమస్య.

**ఖమ్మం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

ఖమ్మంకు చెందిన 64 ఏళ్ల వ్యక్తికి మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన పరీక్షల్లో అనీమియా, థ్రాంబోసైటోపీనియాతో కూడిన బైసైటోపీనియా ఉన్నట్లు గుర్తించారు. పెరిఫెరల్ బ్లడ్ స్మెర్ లో లేవుకరీత్రో బ్లాస్టిక్ బ్లడ్ పిక్చర్ కనిపించింది. నెల రోజులుగా జ్వరం, ఒళ్లు నొప్పులు, నీరసం తదితర సమస్యలతో బాధపడుతున్న ఆయనకు ఆసుపత్రికి రాక ముందే ఒక్క నెలలో ఏడు యూనిట్ల పిఆర్బిసి ఎక్కించాల్సి వచ్చింది. కారణాన్ని తెలుసుకునేందుకు బోన్ మారో ఆస్పిరేషన్,బోన్ మారో బయోసై నిర్వహించగా ప్రైమరీ మైలోఫిబ్రసిస్ పిఎంఎస్




ఉండవచ్చనే సూచనలు కనిపించాయి. పీఎన్ఎచ్ ప్యానెల్ నెగటివ్ గా వచ్చింది అని ఆసుపత్రిలో మరో మూడు యూనిట్ల లేవుకాడేప్లీటెడ్ ప్రుక్ అందించారు. చికిత్స మధ్యలో ఆయాసం, జ్వరం, ఎస్పీఓటు తగ్గడంతో ఐసీయూకు తరలించి బోర్డు స్పెక్ట్రాన్ ఆంటిబయోటిక్స్ తో పాటు సపోర్టివ్ కేర్ అందించారు. స్టెరోయిడ్స్, ఇమిడ్స్, ఇంజక్టబుల్ ఈపిఓ తో చికిత్స ప్రారంభించడంతో పరిస్థితి క్రమంగా మెరుగుపడి హీమోడైనమికల్‌గా స్థిరపడింది. డా. ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ, అనీమియా, ప్లేట్‌లెట్లు తగ్గిపోవడంతో పాటు పదేపదే రక్తం అవసరమయ్యే రోగుల్లో కారణాన్ని తెలుసుకునేందుకు సమగ్ర హీమటాలజీ, బోన్‌మారో పరీక్షలు కీలకమన్నారు. ఈ రోగి బోన్‌మారో పరీక్షల్లో పీఎంఫ్ ఉండవచ్చనే సూచనలు కనిపించాయని, తదుపరి మూల్యాంకనం, నిరంతర ఫాలోఅప్ అవసరమని తెలిపారు. క్లిష్టమైన రక్త, బోన్‌మారో సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్సకు హీమటాలజీ,హీమటో ఆంకాలజీ, క్రిటికల్ కేర్ సహా బహుళ విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయ ఆదిత్య ఘోష్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, గోరుకంటి పవన్, కే. శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ చిదుర, వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపంలో ఉచిత వైద్య శిబిరం.

- సుమారు 200 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ.

**ఖమ్మం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**






ఖమ్మం నగరంలోని 56వ డివిజన్ వేణుగోపాల్ నగర్‌లో వినాయక ఉత్సవ మండపం వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. యువ నాయకుడు చల్లగుండ్ల సాయితేజ సహకారంతో టీమ్ హయగ్రీవ, ఎన్. సిద్ధూ, బి. మురలీకృష్ణ, పి. కృష్ణ, మల్లెంపాటి గిరిధర్, మచ్చ నిశాంత్, సయ్యద్ షారుక్ ఇమ్రాన్, మోనిక్ ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో సుమారు 200 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బీపీ, షుగర్, కంటి పరీక్షలు తదితర వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి మందులను కూడా ఉచితంగా అందించారు.జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సాయిరామ్ హాస్పిటల్స్ సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సాయిరామ్ హాస్పిటల్స్ తరఫున డా. సునీల్ కుమార్ జంగాల, ఎండీ, డియం, డా. స్వాతి జంగాల, ఎంబీబీఎస్, డి .డైబ్ సహకారం అందించారు. అలాగే డా. ప్రశాంతి, డా. తబస్సుమ్ వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ డైరెక్టర్ సామ్యూల్ గెద్దం, నర్సులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ నగర్ 56వ డివిజన్ వాసులు మాట్లాడుతూ తమ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వైద్య పరీక్షలతో పాటు మందులను ఉచితంగా అందించిన సాయిరామ్ హాస్పిటల్స్ యాజమాన్యానికి, జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను అందించడంలో ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.

# బోనకల్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తిభావం తో వినాయక నవరాత్రి ఉత్సవాలు.

**బోనకల్ సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

బోనకల్ మండల కేంద్రంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జగ్గయ్యపేట రోడ్డులో కలవల వెంకట లక్ష్మీనారాయణ, సుబ్బారావు ఇళ్ల సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం ఉదయం నుంచే భక్తులతో సందడిగా మారింది. వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలుతొమ్మిదో రోజు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కోణతాలపల్లినాగేశ్వరరావు కృష్ణవేణి దంపతులు, సుగ్గల వెంకట వీర బ్రహ్మాంజనేయులు శ్రావణి దంపతులు పీఠాలపై ఆసీనులై విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పురోహితుల సూచనలతో శాస్త్రోక్తంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, గణనాథునికి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య సాగిన పూజా కార్యక్రమాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. విఘ్నేశ్వరునికి వివిధ రకాల నైవేద్యాలను సమర్పించి, ప్రత్యేక హారతులు నిర్వహించారు. అనంతరం ప్రజలకు ఆయురారోగ్యాలు, గ్రామంలో సుఖశాంతులు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, బోనకల్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని గణనాథుని ప్రార్థించారు.ఏటా ఘనంగా గణేష్ ఉత్సవాలు బోనకల్ మండల కేంద్రంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. స్థానిక భక్తులు, యువత, మహిళలు, దాతలు, వివిధ వర్గాల ప్రజల సహకారంతో ఉత్సవాలను సమష్టిగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది కూడా తొమ్మిది రోజుల పాటు గణనాథునికి




ప్రతిరోజూ ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలు నిర్వహించేలా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉత్సవాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.నిమజ్జన మహోత్సవానికి ఏర్పాట్లుతొమ్మిది రోజుల పాటు కొనసాగిన ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నిమజ్జన కార్యక్రమానికి ముందు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గణనాథునికి వీడ్కోలు పలకనున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. తొమ్మిది రోజులుగా స్వామివారిని దర్శించుకున్న భక్తులు నిమజ్జన వేడుకల్లోనూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ ప్రతినిధులు కోరారు.ఉత్సవాల నిర్వహణలో కమిటీ సభ్యుల సమన్వయం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో కలవల వెంకట సుబ్బారావు, కలవల బాబు, యిమ్మడిశెట్టి రాము, అమరేశి సాయి కుమార్, రామారావు మేస్త్రి, కృష్ణా మేస్త్రి, బంధం దుర్గారావు, ఎలక్ట్రీషియన్ సాయి, గంగాధరి కృష్ణ, పాండురంగారావు, నరేందర్, ఫ్యాన్సీ షాప్ సాయి, బ్రహ్మాంజనేయులు, కూడుపుగంటి కృష్ణ, నాగేశ్వరరావు, కాలసాని పరశురామ్, గెల్లా ఉదయ్ తదితరులతో పాటు మహిళలు కీలకంగా పాల్గొంటున్నారు. పూజా కార్యక్రమాల ఏర్పాట్లు, భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ, మండపం వద్ద అవసరమైన ఏర్పాట్లను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో నిర్వహించారు. ఉత్సవాలు ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగేందుకు స్థానికుల సహకారం అందుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.భక్తులతో కిక్కిరిసిన మండపం తొమ్మిదో రోజు ప్రత్యేక పూజలకు బోనకల్ సెంటర్‌తో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులు స్వామివారికి పూజలు నిర్వహించి, తమ మొక్కులు చెల్లించుకున్నారు.పూజా కార్యక్రమాల అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. గణనాథుని నామస్మరణలు, భక్తిగీతాలతో మండపం పరిసర ప్రాంతం మార్మోగింది. భక్తుల రాకతో బోనకల్ కేంద్రంలో పండుగ వాతావరణంనెలకొంది.వక్రతుండ మహాకాయ అంటూ భక్తుల నామస్మరణలు, వేద మంత్రోచ్ఛారణలు, ప్రత్యేక పూజలతో తొమ్మిదో రోజు వినాయక ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు భక్తులను అలరించిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలకు బుధవారం జరిగే నిమజ్జన మహోత్సవంతో ఘనంగా ముగింపు పలకనున్నారు.

## నేలకొండపల్లి మండలంలో మొత్తం 132 విగ్రహాలు ఉన్నాయి ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్సై.





**నేలకొండపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ఆర్ సి:** నేలకొండపల్లి వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాట్ల గురించి తాసిల్దార్ పిల్లి రాంప్రసాద్ ఎంపీడీవో ఎర్రయ్య ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఏర్పాట్ల గురించి మాట్లాడుతూ మొత్తం మండలంలో 132 విగ్రహాలు ఉన్నాయని అన్నారు. బుధవారం గురువారం నిమజ్జనాలు చేస్తారని అన్నారు. ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు నిమజ్జనానికి గ్రామ సర్పంచ్ జిపిఓ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని నిమజ్జనం ఏర్పాటు చూడాలని అన్నారు అనంతరం రామాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహం పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ మద్దినేని మహేష్, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, అక్కినేని నాగేశ్వరావు, మహిళలు భక్తుల వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు భాషపై పట్టుకై. ఐటీడీఏ పీవో స్పెషల్ ఫోకస్.

**- పలు అంశాల్లో పోటీలు.**

**- ఆడి పాడిన గిరి బిడ్డలు.**

**భద్రాచలం సెప్టెంబర్ 22 మన మీ వార్త:**

మాతృభాష మాధుర్యం వర్ణించలేనిది. అందులో తెలుగు భాష తీయదనం తెలియనిది కాదు. భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ తెలుగు భాష పరిరక్షణకు ఎంతగానో పాటుపడుతున్నారు. గిరిజన విద్యాలయాల్లో తెలుగు భాష గొప్పతనాన్ని మరింత ఇనుమడింప చేసేలా బాల బాలికలను ప్రోత్సహిస్తున్నారు. అందులో భాగంగా రకరకాల పోటీలు నిర్వహించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగులో కవితలు, శీర్షికలు, పద్యాలు, ఒక నిమిషం పాటు తెలుగులో మాట్లాడటం, ఏకపాత్రాభినయం, క్విజ్ పోటీలు మంగళవారం గిరిజన భవన్లో నిర్వహించారు. ఈ పోటీల్లో బాలబాలికలు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొంటున్నారు. తెలుగుతనం ఉట్టిపడేలా సాగిన ఈ సాంస్కృతిక పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన బాలబాలికలకు ప్రశంసా పత్రాలను ఐటీడీఏ పీవో అందజేశారు.

**భాష పటుత్వం కోసం ...**

ఐటీడీఏ చరిత్రలోనే తెలుగు భాషా పటుత్వం కోసం జరిగిన ప్రయత్నంగా ఐటీడీఏ పీవో రాహుల్ చర్యను అభివర్ణించవచ్చు.తెలుగు భాష అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ని పలువురు అభినందిస్తున్నారు

**పిల్లల్లో సృజనాత్మకత వెలుగులోకి వస్తుంది: రాహుల్, ఐఏఎస్, ఐటీడీఏ పీవో భద్రాచలం.**



తెలుగు భాషపై పట్టు కోసం వివిధ రకాల పోటీలు నిర్వహించటం జరుగుతుందని తద్వారా పిల్లల్లో సృజనాత్మక శక్తి పెంపొందుతుందని, మాతృభాషపై మరింత విజ్ఞానం కలుగుతుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు దేశభాషలందు తెలుగు లెస్స అన్న తెలుగు కవుల మాటలు అక్షర సత్యం అని వ్యాఖ్యానించారు. ఇటువంటి అవకాశాలను పిల్లలు సద్వినియోగం చేసుకుంటే వారిలో సృజనాత్మక శక్తి బయటపడుతుందని తద్వారా వారు ఉన్నత రంగాల వైపు వెళ్తారని పిఓ ఆకాంక్షించారు. తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కాలోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

ఏకపాత్రాభినయాలు కవితలు నాటికలు ఒక నిమిషం ఉపన్యాసాలలో పాల్గొని విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు కవులకు సంబంధించిన చరిత్ర పుస్తకాలు బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఫిరంగి, భద్రాచలం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని శ్రీమతి చందన, గురుకులం ఆర్ సి ఓ అరుణ కుమారి, ఏ సి ఎం ఓ లు రమేష్, రాములు, ఏటీడీవోలు చంద్రమోహన్, రాధమ్మ, భారతీదేవి, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు మరియు పిఎంఆర్సి డిడి ట్రావెల్ వెల్ఫేర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సచివాలయంలో 12వ జాతీయ గోండి (కోయ)

# భాషా ప్రామాణీకరణ వర్క్ షాప్ కరపత్రం ఆవిష్కరణ.

**అశ్వరావు పేట సెప్టెంబర్ 22 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** గోండి (కోయ) భాషా వికాసానికి, 8వ షెడ్యూల్ గుర్తింపు సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: ఎమ్మెల్యే జారె నిర్వాహకులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపీ పోరిక బలరాం నాయక్ , ఎమ్మెల్యేలు జారె ఆదినారాయణ , తెల్లం వెంకట్రావు , కోరం కనకయ్య తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో 12వ జాతీయ గోండి (కోయ) భాషా ప్రామాణీకరణ వర్క్ షాప్ కరపత్రాన్ని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , పినపాక ఎమ్మెల్యే కోరం కనకయ్య వర్క్ షాప్ నిర్వాహకులతో కలసి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ ప్రాచీన సంస్కృతి విశిష్టమైన చరిత్ర కలిగిన గోండి (కోయ) భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో గోండి (కోయ) భాషను చేర్చడమే లక్ష్యంగా భాష ప్రామాణీకరణ కోసం భద్రాచలం ఐటీడీఏ గిరిజన భవన్లో అక్టోబర్ 2 నుండి 6 వరకు 5 రోజుల పాటు జాతీయ స్థాయి వర్క్ షాప్ నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. కోయ భాష పురోగతికి డిక్షనరీ రూపకల్పనకు భాషా సాంస్కృతిక విశిష్టతను భావితరాలకు అందించడానికి ఇటువంటి జాతీయ వర్క్ షాప్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు భాషాపరిరక్షణకు ప్రజాప్రతినిధులుగా తమ వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు గిరిజన ప్రాంతాల ప్రతినిధులు భాషాభిమానులు మేధావులు ఈ 5 రోజుల వర్క్ షాప్లో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# ప్రసన్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి.

**సత్తుపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త అర్ సి:**

శ్రీ ప్రసన్న గణపతి 24వ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మంత్రికి ఘన స్వాగతం పలికి ఆలయానికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుడి మాల ధరించి భక్తిశ్రద్ధలతో నియమ నిష్ఠలు పాటిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాలాధారణ స్వాములకు, ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. వినాయకుడి మాల ధరించడం ద్వారా భక్తి, ఆధ్యాత్మికతతో పాటు నియమ నిష్ఠలు, క్రమశిక్షణ అలవడతాయని అన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలు ప్రజలలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు.

ప్రసన్న గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించడం అభినందనీయమని మంత్రి కొనియాడారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం, కమల్ పాషా, ట్రస్ట్ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మాలాధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రామవరం ప్రాంత కవులకు దక్కిన అరుదైన గౌరవం.

**- నలుగురు కవులకు "అక్షర కిరీటి " బిరుదుతో సత్కారం.**

**- శ్రీశ్రీ అంతర్జాతీయ 179వ ద్విశతాధిక భద్రాద్రి కవితా మహోత్సవ పండగ.**

**కొత్తగూడెం సెప్టెంబర్ 22 మీ వార్త ఆర్ సి:** భద్రాచలం యాటపాక ప్రాంతంలోనున్న పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల వేదిక ప్రాంగణంలో అత్యంత వైభవంగా 225మంది కవులు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి విచ్చేసి కార్యక్రమంలో తమ కవితలను వినిపించిన కవి మిత్రులు, కవయిత్రులు, వారు స్వయంగా రాసుకున్న కవితలను వినిపించడం జరిగినది, కొంతమంది కవులు తమ కవితలను గీతాలు ఆలపిస్తూ సబికులను మంత్ర ముగ్ధుల్ని చేశారు. ఈ మహోన్నతమైన కవి సమ్మేళన కార్యక్రమానికి భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ ఐఏఎస్ శ్రీ శ్రీ జాతీయ కళావేదిక అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి టి, పార్థసారథి, శ్రీశ్రీ కళావేదిక అధికార ప్రతినిధి జీ, వరలక్ష్మి ప్రముఖ సంఘ సేవకులు పంచాక్షరయ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కవులు తమ కళాలతో జన చైతన్యం దిశగా సమాజాన్ని నడిపించాలని, సమాజంలో అనేకమైన సమస్యలకు మార్గ నిర్దేశకులుగా కవులు నడుస్తూ నడిపించాలని, ఇక్కడ ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ కవితల ద్వారా సమాజం శ్రేయస్సు కోసం ప్రభుత్వానికి వినిపించేలా పాలకులను చైతన్యవంతం చేసేలా మీ కలలను ఎక్కుపెట్టి సందేశాత్మకమైన కవితలను వ్రాస్తూ ప్రజలకు చేరువగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్ రాజు ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు కూచిపూడి, భరతనాట్యం, జానపదం, కళారూపాలు ప్రదర్శించి సబికులను ఆకర్షించుకున్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కవులను పూలమాల అంకృతుల్నిచేసి శాలువా, మెమొంటో, ప్రశంసా పత్రం, అందిస్తూ ఘనంగా సన్మానించడం జరిగినది, కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పూర్ణిమ, సయ్యద్ అబ్దుల్ నజీర్, తూముల శ్రీనివాస్, చారి తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.



## కేశవపురం కొమరం భీమ్ విఘ్నేశ్వర ఉ కమిటీ ఘనంగా మహా అన్నప్రసాదం.

**చర్ల సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కేశవపురం గ్రామంలోని కొమరం భీమ్ విఘ్నేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర స్వామి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, దాతల సహకారం, గ్రామస్తుల సలహాలు, సహకారంతో ఈ మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి గ్రామస్తులు, పెద్దలు, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాదాన్ని వడ్డించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల గ్రామస్తులు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులను, దాతలను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు గ్రామస్తుల సహకారం కొనసాగాలని కమిటీ సభ్యులు కోరారు.



## అంగన్వాడీ చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ.

**చర్ల సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** ఉప్పరిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులకు గ్రామ సర్పంచ్ సోయం నాగలక్ష్మి విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు నోట్బుక్స్, పెన్సిల్స్, పలకలు, బలపాలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోయం నాగలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులు చిన్ననాటి నుంచే విద్య పట్ల ఆసక్తి, శ్రద్ధ పెంచుకోవాలని సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నారుల భవిష్యత్ బంగారుమయం కావాలంటే తల్లిదండ్రులు వారిని చదువులో ప్రోత్సహిస్తూ, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని కోరారు. అంగన్వాడీ దశ నుంచే పిల్లలకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారిలో చదువుపై ఆసక్తి పెంపొందించవచ్చని పేర్కొన్నారు. పిల్లల విద్యాభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు.



## పెద్దనల్లబెల్లి వినాయక మండపం వద్ద ఘనంగా అన్నదానం.

అన్నదాత రెండెండ్ల ప్రభాకర్ రెడ్డి చిన్ని.



**దుమ్ముగూడెం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** దుమ్ముగూడెం మండలం పెద్దనల్లబెల్లి గ్రామంలోని వినాయక మండపం వద్ద గణేష్ నవరాత్రుల సందర్భంగా రెండెండ్ల ప్రభాకర్ రెడ్డి దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుడి దర్శనానికి వచ్చిన భక్తులకు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ.. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు సేవ చేయడం ఎంతో సంతృప్తినిచ్చే విషయమని తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తి, సేవా భావంతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం పట్ల గ్రామస్తులు ప్రభాకర్ రెడ్డి దంపతులను అభినందించారు.
ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టూ వీలర్ పై వెళుతున్న వ్యక్తిని ఢీ కొట్టిన లారీ..





**దుమ్ముగూడెం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**

దుమ్ముగూడెం మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నర్సాపురం గ్రామం వద్ద చర్ల నుండి వస్తున్న సోడి చలపతి (39) పులుగుండాల వాసి చర్ల నుండి భద్రాచలం వైపుగా వస్తున్నాడు, భద్రాచలం నుండి ఇసుక లారీ చర్ల వైపు వెళ్తున్న క్రమంలో వేగంగా వచ్చి బైకును ఢీకొట్టడంతో వ్యక్తికి కుడి చేతి కి స్వల్ప గాయాలు. అతనిని వెంటనే స్థానికులు నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురాగా సిబ్బంది ప్రధమ చికిత్స అందించి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు.

– యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షీలా స్రవంతి.






**సత్తుపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యునాని వైద్యశాల, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సంయుక్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సెప్టెంబర్ 21న మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత,ఆరోగ్యకరమైన ఆహారం, సమతుల్య ఆహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 22న ఆరోగ్య పరిరక్షణలో యోగా ప్రాధాన్యతను తెలియజేస్తూ యోగ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యునాని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షీలా స్రవంతి, ఫార్మసిస్టులు సంతోష్ కుమార్, కె. శ్రీనివాసరావు, యోగా ఇన్‌స్ట్రక్టర్ శాంతి, ఎస్ఎన్ఓ ప్రవీణ్ కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు సంప్రదాయ వైద్య విధానాలతో పాటు యోగా, ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రతను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని వారు సూచించారు.

## బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ ను పరామర్శించిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు.

**కామేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**





అఖిల భారత యాదవ మహాసభ నాయకులు, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ మాతృమూర్తి బమ్మిడి విమల అనారోగ్యంతో ఖమ్మం లో మరణించారు. వారి చిత్రపటానికి డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు పూలమాలవేసి మంగళవారం నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బమ్మిడి శ్రీనివాస్ ను పరామర్శించి, వారు మాతృమూర్తిని అపురూపంగా చూసేవారని, కన్నతల్లి లేని లోటును ఎవరూ తీర్చలేరని, తమ జీవితాలను పణంగా పెట్టి, మనలను పెంచి పెద్ద చేసి, ప్రయోజకులను చూసిన ఆ రుణం ఎప్పటికీ తీర్చుకోలేమని విచారంవ్యక్తం చేశారు. శ్రీనివాస్ కు మనోధైర్యం కల్పించి అఖిల భారత యాదవ మహాసభ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, అఖిలభారత మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మొరి మేకల కోటయ్య, యువజన నాయకులు బండారి ప్రభాకర్, పొదిలి భూపతి, వాగదాని కోటేశ్వరరావు, మల్లేష్ వాగధాని వలరాజు, బాబురావు, యువరవి, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## టేకుల తండా గణేష్ మండపం వద్ద మహా అన్నదానం.



**కామేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం టేకుల తండా బొడ్రాయి సెంటర్ లో బొజ్జ గణపయ్య విగ్రహం వద్ద గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల, గ్రామస్తులకు మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ జరపలా రెడ్డి,అన్నదాన దాతలు లకావత్ రమేష్, భూక్య నరేష్,గుగులోత్ రాంబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రవీణ్, నవీన్, శివాజీ, చక్రవర్తి, ఉదయ్ కుమార్, సాగర్, సందీప్, నాగార్జున ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఉపాధ్యాయుడు ఎస్.కిషన్, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి.

– పెండింగ్ సమస్యలు పరిష్కరించండి.

– మంత్రి పొంగులేటికి విశ్రాంత ఉద్యోగుల వినతి పత్రం.

**సత్తుపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త అర్ సి:**



నియోజక వర్గం కేంద్రమైన సత్తుపల్లిలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కోరకు వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రం అందచేశారు.మంగళవారం సత్తుపల్లి పర్యటన చేసిన మంత్రి పొంగులేటితో విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ జిల్లా కేంద్రం ఖమ్మంలో ఉన్న వెల్నెస్ సెంటర్ దూరంగా ఉందని, సత్తుపల్లిలో సెంటర్ ఏర్పాటు చేస్తే వేలాదిమందికి ఉపయోగ కారంగా ఉంటుందని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని యాభై శాతం పిట్మెంట్ మంజూరు చేయాలని కోరారు. ఆరు డీఏల మంజూరు,రిటైర్ అయిన ఉద్యోగుల బకాయిల చెల్లింపు, సిపిఎస్ ను యూపీఎస్ గ మార్పుచేయాలని కోరారు. తప్పకుండా సమస్యల పరిష్కారంకు తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.వినతిపత్రం అందచేసిన వారిలో సంఘ అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావు, మధుసూదనరాజు, కమల కుమారి తదితరులు ఉన్నారు.

## బోటి తండా తండా గ్రామ పంచాయతీలో స్వచ్ఛతాహి సేవ.




**కారేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** స్వచ్ఛతాహి సేవ 2026 కార్యక్రమంలో భాగంగా బోటి తండా గ్రామపంచాయతీలో పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, లో స్వచ్ఛతపై స్కూలు పరిసరాలు, టాయిలెట్స్, మెయిన్ రోడ్డు దగ్గర, శానిటేషన్ లో భాగంగా పరిసరాలు మంగళవారం శుభ్రపరిచారు. తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త, సానిటరీ వ్యర్థాలపై కార్యక్రమాలు చేపట్టటం, స్థానికులకు అవగాహన కల్పించారు. మంచినీటి ట్యాంకులు శుభ్రం చేయించడం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో, సర్పంచ్ బాదావత్ మంగీలాల్ పంచాయతీ, కార్యదర్శి, వెంకట సింగ్ స్కూల్ హెచ్ఎం, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ఆధ్యాత్మిక సందడి..

– సూర్యతండ గణపతి మండపం వద్ద ఘనంగా అన్నప్రసాద వితరణ.



**కారేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సింగరేణి మండల పరిధిలోని సూర్యతండలో గల గణపతి మండపం వద్ద మంగళవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అన్న ప్రసాద వితరణ దాత ఒకే సాయి, స్థానిక సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్ లు భక్తులకు స్వయంగా భోజనం వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల నుంచి వందలాదిమంది భక్తులు సూర్యతండ గణపతి మండపానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.గణనాథుడి దర్శనం అనంతరం భక్తులకు అన్నప్రసాదం అందించడంతో మండపం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, గ్రామ పెద్దలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్భంగా భద్రాచలం పట్టణంలో ఉన్న రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్.



**భద్రాచలం సెప్టెంబర్ 22 మన మీ వార్త:** భద్రాచలం పట్టణంలో వినాయక చవితి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ పరిధిలో ఉన్న రౌడీషీటర్లను ఈ రోజు భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వినాయక చవితి పండుగ సమయంలో ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, నిబంధనలు ఉల్లంఘించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే వినాయక చవితి వేడుకలను ప్రజలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని, వినాయక చవితి నిమజ్జనంలో ప్రజలు మద్యం (ఆల్కహాల్) సేవించి ఊరేగింపులో పాల్గొనవద్దని, అలాగే వినాయక చవితి నిమజ్జనం ఊరేగింపులో ఎవరు కూడా డీజే లు పెట్టవద్దని, ప్రజలు అందరు కూడా పోలీస్ వారికీ సహకరించాలని ఈ సందర్భంగా భద్రాచలం డి.ఎస్.పి. యం. అరుణ్ కుమార్ తెలిపినారు.

## చేయూత పింఛన్ దరఖాస్తుల పరిశీలన.

పర్యవేక్షించిన సర్పంచ్ బానోత్ హీరాలాల్.



**కారేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ద్వారా చేయూత పింఛన్ లు పొందుటకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామంలో, ప్రత్యేక అధికారి,మండలనీటిపారుదల శాఖ ఏ ఈ ఈ ఎడిండ్ల నాగయ్య దరఖాస్తుదారుల వద్దకు వెళ్ళి మంగళవారం పరిశీలన చేశారు,పరిశీలన కార్యక్రమం లో భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ లు మంజూరు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉండి గత నెలలో దరఖాస్తు లు స్వీకరించి, ప్రస్తుతం పరిశీలన కార్యక్రమం కొనసాగుతుందని, అన్నారు. అధికారులు అడిగే ప్రతి అర్హత పత్రాలను వారికీ అందించి సహకరించాలనిదరఖాస్తుదారులను కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి పెండ్రా అనిల్ కుమార్, వార్డ్ సభ్యులు వాంకుడోత్ గాంధీ, పంచాయతీ సిబ్బంది హేంచంద్, రాందాస్, ఇరిగేషన్ సిబ్బంది వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గుగులోత్ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యారం పాఠశాలకు ప్యూరిఫైయర్ వితరణ చేసిన కుంచారపు రవి.



**కారేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** సింగరేణి మండలం మాణిక్యారం గ్రామ వాస్తవ్యులు కుంచారపు రవి తండ్రి కుంచారపు రంగయ్య జ్ఞాపకార్ధము మాణిక్యారం హై స్కూల్ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థము 25000 రూపాయలు విలువగల వాటర్ ప్యూరిఫైయర్ ను మంగళవారం వితరణ చేశారు. వాటర్ ప్యూరిఫైయర్ ను రవి తల్లి కుంచారపు నాగలక్ష్మి, రవి కుంచారపు జగన్నాథం ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైయర్ను వితరణ చేసిన కుంచారపు రవిని అభినందించారు. ఎంఈఓ జయరాజు , ప్రధానోపాధ్యాయులు కిషన్ ఉపాధ్యాయులతో కలిసి రవి తల్లి నాగలక్ష్మిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా పద్మ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు కృష్ణారావు, ఈర్యా, నరసింహ, అప్పారావు, నాగేశ్వరరావు, ఆచార్యులు, గురుమూర్తి, స్వర్ణలత, రవి, గ్రామ పెద్దలు కొత్తూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన తరం.

– కొత్తూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం – రాజేశ్వరి, సూపర్వైజర్.

– గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆహారంలో చిరుధాన్యాలు చేర్చాలి గోపి ఎఫర్ట్ ప్రతినిధి.

– పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి నాగయ్య, సర్పంచ్.

**దుమ్ముగూడెం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:**



పోషణ మాసోత్సవాల్లో భాగంగా దుమ్ముగూడెం మండలం కొత్తూరు పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు, గ్రామస్తులకు పోషకాహారం, రక్తహీనత నివారణ, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషణకు పంచాయతీ ప్రాధాన్యత. ఈ సందర్భంగా కొత్తూరు సర్పంచ్ కట్టం నాగయ్య మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యం, పోషణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు ఐరన్, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుని కుటుంబాల పోషకాహార స్థాయిని పెంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ అర్లగూడెం సెక్టార్ సూపర్‌వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ శిశువు జన్మించిన అనంతరం తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత వయస్సుకు అనుగుణంగా అదనపు ఆహారం ప్రారంభించాలని సూచించారు. తల్లిపాలను రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం కొనసాగించడం వల్ల చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కిచెన్ గార్డెన్లు, పౌల్ట్రీ గార్డెన్లతో పోషకాహారం ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి గోపి మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాలకు స్థానికంగానే పోషకాహారం అందుబాటులో ఉండేలా కిచెన్ గార్డెన్లు, పౌల్ట్రీ గార్డెన్లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ పరిధిలో ఐదు కిచెన్ గార్డెన్లు, ఐదు పౌల్ట్రీ గార్డెన్ల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఉన్న కుటుంబాలకు పోషకాహారాన్ని అందించేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇంటివద్దే ఆకుకూరలు, కూరగాయలు, ఇతర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసుకోవడం ద్వారా కుటుంబాల ఆహార భద్రతతో పాటు పోషకాహారాన్ని మెరుగు పరచవచ్చని తెలిపారు. గర్భిణీలు, చిన్నారుల పోషణపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. చిరుధాన్యాలతో ఆరోగ్యం ఎఫర్ట్ సంస్థ ప్రతినిధి లీలా మాట్లాడుతూ చిరుధాన్యాలు అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలని తెలిపారు. జొన్నలు, సజ్జలు, రాగులు వంటి స్థానికంగా లభించే చిరుధాన్యాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా పోషకాహారాన్ని మెరుగుపరచవచ్చని వివరించారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులకు వైవిధ్యమైన పోషకాహారం అందించడం ద్వారా రక్తహీనతతో పాటు పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కొత్తూరు పంచాయతీ కార్యదర్శి పీ.జే. శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ. నరేష్, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు గోపి, లీలా, ఉదయశ్రీ, అంగన్వాడీ టీచర్లు దుర్గ, చిలకమ్మ, రుక్మిణి, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ మండపంలో ఘనంగా అన్న ప్రసాదం.





**సత్తుపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త అర్ సి:** గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కృషి బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్తుపల్లి 21వ వార్డు కౌన్సిలర్ బెల్లంకొండ రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని డాక్టర్ సురేష్ రామాల ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ రామాల మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించడం అభినందనీయ మన్నారు. భక్తులకు ప్రసాదాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అన్న ప్రసాదానికి ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టత ఉందని, భగవంతునికి నివేదించిన ప్రసాదాన్ని భక్తులు స్వీకరించడం ద్వారా మనసుకు ఆధ్యాత్మిక తృప్తి కలుగుతుందన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులందరికీ అన్న ప్రసాదం అందించడం ద్వారా ఉత్సవ కమిటీ భక్తి, సేవాభావాలను చాటుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# స్మగ్లర్ల గుప్పిట్లో అటవీశాఖ.?





- కంచే చేను మేస్తుంటే కాపాడే నాథుడెవరు.?
- రెవెన్యూను మించిపోయిన ఫారెస్ట్ అధికారుల అవినీతి దందా.!

**సత్తుపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త అర్ సి:** పర్యావరణాన్ని, అటవీ సంపదను కంటికి రెప్పలా కాపాడాల్సిన అటవీశాఖ... ఇప్పుడు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అక్రమార్కులకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే వారి ముందు సాగిలపడుతుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వేలాది హెక్టార్ల అటవీ సంపద కళ్లెదుటే మాయమవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అవినీతిలో ఎప్పుడూ ముందుండే రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను సైతం ఇప్పుడు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మించిపోయిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

టన్నుకు ఎంత..? ఇదీ శాఖలో కొత్త ట్రెండ్! అటవీశాఖలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులంతా ఒకే తాటిపై నడుస్తూ అక్రమాలకు వత్తాసు పలుకుతున్నారు. బీట్ ఆఫీసర్ మొదలుకొని జిల్లా స్థాయి అధికారుల వరకు ప్రతి ఒక్కరూ టన్నుకు ఎంత? అన్న లెక్కలతో మామూళ్ల మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. డిపార్ట్‌మెంట్‌కు ఎక్కడ చెడ్డపేరు వస్తుందోనని అక్రమాలను కప్పిపుచ్చుకోవడంలో అధికారులు చూపిస్తున్న ఐకమత్యం. అడవిని కాపాడటంలో ఏమాత్రం కనిపించడం లేదన్నది సుస్పష్టం.

స్మగ్లర్లతో దోస్తీ... వన్యప్రాణుల ప్రాణాలకు బలి! అడవిలో మూగజీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. వన్యప్రాణులను యథేచ్ఛగా వేటాడి, వాటి మాంసాన్ని బహిరంగంగా అమ్ముకుంటున్నా కనీసం పట్టించుకునే పాపాన పోవడం లేదు. విలువైన అటవీ సంపదను, కలపను పగటిపూటే ఇటుక బట్టీలకు తరలిస్తున్నా... ఎవరి అండతో ఈ దందా సాగుతుందో అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. స్మగ్లర్లతో అధికారులు అంటకాగుతున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

**అరకొర ఫైన్లు... అక్రమాలకు లైన్లు.** అంతా కళ్లెదుటే జరుగుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు? స్మగ్లర్లతో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుని, పైకి మాత్రం వ్యవహారం చెడిపోకుండా 'అరకొర ఫైన్లు' వేసి చేతులు దులుపు కుంటున్నారన్న విమర్శలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులపై చర్యలు తీసుకునే వారే లేకపోవడం గమనార్హం. అటవీ సంపద కళ్లెదుటే ఆవిరైపోతుంటే చూస్తూ ఊరుకోవడం అంటే, మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకోవడమే. వ్యవస్థలో వేళ్లూనుకున్న ఈ అవినీతి క్యాన్సర్‌పై ప్రభుత్వం తక్షణమే ఉక్కుపాదం మోపాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే... భవిష్యత్తు తరాలకు అడవులు కేవలం కాగితాల మీద, కథల్లో మాత్రమే మిగిలిపోవడం ఖాయం.

# 36వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రామ్మోహన్ రావు పుట్టినరోజు వేడుకలు.

**ఖమ్మం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** 36వ డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్రావు పుట్టినరోజు వేడుకలను ప్రాముఖ్య న్యాయవాది బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య వాసవి క్లబ్ ఐయూసీ ఆఫీసర్ కొత్త వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బి.ఆర్.ఎస్ మాజీ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు 50 వ పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే రాబోయే రోజుల్లో డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతూ అహర్నిష్యల్ డివిజన ప్రజల కొరకు సేవలు చేస్తూ నిరంతరం ప్రజలు కష్టసుఖాలతో తెలుసుకుంటూ వారి బాధల్లో తీరుస్తూ ఉంటారని అలాగే రాబోయే ఎన్నికల్లో కూడా మనమందరము కలిసి ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు నేను ఉన్న ఉన్నాను అనే ఎన్నుకోవడం అవసరం డివిజన్లో ప్రజలకు ఏ బాధ వచ్చినా ఏ కష్టం



వచ్చినా నేను ఉన్నానని ప్రజలకు అండగా ఉండే నాయకుడు పుట్టినరోజు చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా పసుమర్తి రామ్మోహన్రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన జీవితాంతం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా వారు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుడా మాజీ చైర్మన్ బొచ్చు విజయ్ కుమార్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొరవెల్ల ప్రవీణ్ కుమార్ టిఆర్ఎస్ నగర మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు మాజీ కార్పొరేటర్ భక్తుల మురళి బోదట్ల రామ్మోహన్రావు కనకం వీరభద్రం గోల్డ్ రాధాకృష్ణ కడవెండ శ్రీనివాసరావు గుమ్మడి వెల్లి శ్రీనివాస్ మాశెట్టి వరప్రసాద్ గుండపల్లి దివాకర్ గుప్తా ఆత్మకూరు వెంకట రామారావు పిచ్చి హరిబాబు బచ్చు మురళి గార్లపాటి సంతోష్ వాసవి క్లబ్ బాధ్యులు దాత శ్రీనివాస్ పసుమర్తి శ్రీనివాస్, మురుగు యశ్వంత్, బావగాని సురేఖ, వేముల లత, ధనాల భవాని, గరివల్లి ఉమా, మానేపల్లి రామకృష్ణ, గరిడేపల్లి శ్రీనివాసరావు, బోర్లే పుల్లారావు, కాజా శ్రీనివాసరావు, పురివెళ్ల కాంతి కుమార్, డివిజన్ ప్రజలు మహిళలు భారీ ఎత్తున హాజరై నందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసినారు.

# మండల సమీకృత కార్యాలయ భవన నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలి.





- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

**ఖమ్మం ఏదులాపురం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** ప్రజలకు ఒకే చోట ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో నిర్మిస్తున్న ఖమ్మం రూరల్ మండల సమీకృత కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనుల పురోగతిని మంత్రి మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎక్కడా తగ్గకుండా చేపడుతున్నదని, ఖమ్మం రూరల్ మండలంలో కార్యాలయ సముదాయ నిర్మాణ పనులను సుమారు 45 కోట్ల రూపాయలతో చేపట్టామని, పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని, పనుల్లో వేగం పెంచి నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ లేదని, పనులు క్వాలిటీగా ఉంటేనే బిల్లులు మంజూరు చేస్తామని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలానికి సంబంధించి కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇక్కడ భవన నిర్మాణ నాణ్యతలో మంచి ప్రమాణాలు పాటించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల కోసం అన్ని సదుపాయా లతో, సౌకర్యవంతంగా ఉండే విధంగా భవన సముదాయాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం లో ఉద్యోగమేళ.

**ఖమ్మం సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మం లో కళాశాల టాస్క్ విభాగం స్కిల్ మాస్టర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ద్వితీయ మరియు తృతీయ విద్యార్థినులకు జాబ్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించటం జరిగిందని ప్రిన్సిపాల్ డా. బానోత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తూట్ ఫైనాన్స్, క్వెస్ ఏస్ బీఐ, టీమ్ లీజ్, డిజిటైడ్ ఢ దీపెన్ ఎఐ కంపెనీల వారు ఈ జాబ్ డ్రైవ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. 59 మంది విద్యార్థులు ఫాక్స్ కాన్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలో దీపన్ ఏఐ లో పదిమంది విద్యార్థులు ఆఫర్ లెటర్స్ పొందారు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భానోత్ రెడ్డి తెలియజేశారు ఈ ప్రోగ్రాంలో టాస్క్ కొ ఆర్డినేటర్ వి రామారావు, మెంటర్ సిహెచ్ కవిత పాల్గొన్నారు.



## రెడ్యాల పాడు గ్రామంలో భారీగా వినాయకుని నిమజ్జనం.



**దమ్మపేట సెప్టెంబర్ 21 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** గండుగులపల్లి పంచాయతీ రెడ్యాలపాడు చిన్న గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గ్రామ ప్రజలు అందరూ భక్తి శ్రద్ధలతో గణ నాధుని ఆశీస్సులతో ఊరికి మంచి జరగాలని నిత్యము పూజలు జరిపించి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి సంతోషముతో ఊరేగింపుగా గణ నాధుని ఊరంతా తిప్పుతూ బొజ్జ గణపయ్యకు కమిటీ సభ్యులు ఘనంగా నిమజ్జనం చేయడం జరిగింది. అదే విధంగా గణపతి లడ్డు వేలం పాటలో రెడ్యాలపాడు చిన్న గ్రామం అయినప్పటికీ గణ నాధుని లడ్డును దక్కించుకోవాలని భక్తులు బారీగా వేలంలో పాల్గొనగా, ఉత్కంఠ భరితంగా సాగిన వేలంలో ఊకె రవి 40116/- రూపాయలకు గణపతి లడ్డును దక్కించుకోవడం జరిగింది. గ్రామ ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సర్పంచ్ మెచ్చు ఈదప్ప, ఊకె కిరణ్ కుమార్, మెచ్చు రమేష్, ఊకె జగదీష్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు..

## మత్తు పదార్థాల వినియోగంతో ఆరోగ్యంపై దుష్ప్రభావం

- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి.

**కారేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** మత్తు పదార్థాల వినియోగం వల్లకలిగే అనర్థాలు, ఆరోగ్యంపై పడే పడుతుందని ఎక్సైజ్ శాఖ ఖమ్మం డిప్యూటీ కమిషనర్ ఎం సోమిరెడ్డి అన్నారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ కారేపల్లి సర్కిల్ ఆధ్వర్యంలో



మంగళవారం కారేపల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఖమ్మం జిల్లా డిప్యూటీ కమిషనర్ ఎం.సోమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడడం వల్ల విద్యార్థుల చదువులు, ఆరోగ్యం, కుటుంబ జీవితం, భవిష్యత్తై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని, తమ చుట్టూ ఉన్నవారిలోనూ మత్తు పదార్థాల విపరిణామాలపై అవగాహన కల్పించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పి.లింగయ్య, ఉపాధ్యాయులు ఎం.సుదోమన్ రాజ్, సిహెచ్ సరిత, పి.శ్యాంప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణకు పరిశుభ్రతే మూలం.



- ముచ్చర్ల సర్పంచ్ లూసి.

**కామేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** ఆరోగ్య సంరక్షణకు పరిశుభ్రత ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామం లో మంగళవారం పరిశుభ్ర త కార్యక్రమాలను నిర్వహించారు.ఎస్సీ బాలుర వసతి గృహం, పశు వైద్యశాల, పంచాయతీ కార్యాలయం ఆవరణాలలో, రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు.పరిసరాల పరిశుభ్రత ను పాటించడం అందరి బాధ్యత అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు. దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద లచ్చ తండాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం.

**కామేపల్లి సెప్టెంబర్ 22 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి పంచాయతీ పరిధిలోని పెద్ద లచ్చ తండాలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అజ్మీరా మహేందర్ జానకి,రవీందర్ భువనేశ్వరి, గణేష్ రాధ



దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు, వేద పండితులు, భక్తులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు అజ్మీర శివ, భూక్య నరేష్, అజ్మీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కృతి శెట్టికి పుట్టినరోజు కానుక.. 'జనవరి 12 విడుదల'లో దీపుగా బేబమ్మ

కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా 'జనవరి 12 విడుదల' చిత్రబృందం ఆమెకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చింది. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సంక్రాంతి వినోదాత్మక చిత్రంలో కృతి శెట్టిని 'దీపు'గా పరిచయం చేస్తూ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కృతి శెట్టి సంప్రదాయ హాఫ్ శారీలో కనిపించారు. ఊదా, గులాబీ రంగులతో కూడిన దుస్తుల్లో ఆమె ఎంతో అందంగా దర్శనమిచ్చారు. చారిత్రక కట్టడం బ్యాక్ గ్రౌండ్‌లో కనిపిస్తుండగా.. చిరునవ్వుతో కృతి శెట్టి ఇచ్చిన పోజ్ పోస్టర్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ఈ పోస్టర్ ద్వారా ఆమె పోషిస్తున్న పాత్ర చాలా సంప్రదాయబద్ధంగా ఉంటుందని క్లారిటీ వచ్చింది. 'జనవరి 12 విడుదల' చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. 'బావ బామ్మర్ది సౌజన్యంతో' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ కూడా సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇటీవల వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లతో రూపొందించిన హాస్యభరితమైన వీడియో ద్వారా సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటింగ్, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ చిత్రాన్ని జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.




## 'ఆదర్శ కుటుంబం' నుంచి 'నారాయణమ్మ' ఫస్ట్ సింగిల్ అప్‌డేట్!

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం' సినిమా నుంచి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమాలోని మొదటి పాటైన 'నారాయణమ్మ' సాంగ్‌ను సెప్టెంబర్ 22న విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఎస్. థమన్ సంగీతం అందిస్తున్న ఈ పాటపై ప్రేక్షకుల్లో మరియు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ సరసన శ్రీనిధి శెట్టి, నివేతా థామస్, డింపుల్ హయతి తదితరులు నటిస్తున్నారు. రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించిన ఈ మాస్ అండ్ ఎంటర్‌టైనింగ్ సాంగ్ ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదలవుతోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ సినిమా అక్టోబర్ 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.



## 'ది పారడైజ్'కు సెన్సార్ షాక్.. 21 కట్స్‌తో 'ఏ' సర్టిఫికెట్, ఫైనల్ రన్‌టైమ్ ఇదే

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన అత్యంత ఆసక్తికరమైన చిత్రం 'ది పారడైజ్'. 'దసరా' తర్వాత ఈ ఇద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రా అండ్ రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న వేళ సెన్సార్ ప్రక్రియకు సంబంధించిన తాజా సమాచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాకుండా సినిమాలోని పలు సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మొత్తం 21 మార్పులు, కట్స్ సూచించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలోని కొన్ని హింసాత్మక సన్నివేశాలు, తీవ్ర అభ్యంతరకరమైన పదజాలం, హీరో పాత్ర చేతిపై కనిపించే వివాదాస్పద టాటూపై సెన్సార్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. సెన్సార్ సూచనల మేరకు చిత్రబృందం కొన్ని హింసాత్మక సన్నివేశాలను కుదించడంతో పాటు, కొన్ని సంభాషణలను మ్యూట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే అవసరమైన హెచ్చరికలను కూడా సినిమాలో చేర్చినట్లు సమాచారం. ఈ మార్పుల అనంతరం 'ది పారడైజ్' తుది నిడివి 174 నిమిషాలుగా, అంటే 2 గంటల 54 నిమిషాలుగా ఖరారైంది. తొలుత ఈ సినిమా నిడివి 2 గంటల 49 నిమిషాలుగా ఉండేలా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రణాళిక రూపొందించారు. అయితే సెన్సార్ సూచించిన మార్పుల కారణంగా తుది నిడివిలో స్వల్ప మార్పు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక సెన్సార్ బోర్డు 21 కట్స్ సూచించినట్లు వస్తున్న వార్తలపై నాని అభిమానుల్లో చర్చ మొదలైంది. 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న చిత్రం కావడంతో 'ది పారడైజ్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా రా యాక్షన్, బలమైన కథాంశం, నాని పాత్ర ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయని చిత్రబృందం ఇప్పటికే చెప్పుకొచ్చింది. అణచివేతకు గురైన ఓ సమాజం తమ హక్కుల కోసం తిరుగుబాటు చేసే నేపథ్యంలో ఈ పీరియాడిక్ మాస్ డ్రామాను రూపొందించినట్లు సమాచారం. ఎస్‌ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. మరోవైపు ఎలాంటి అధికారిక ట్రైలర్ విడుదల చేయకుండానే టీజర్, పాటలతో సినిమాపై భారీ ఆసక్తిని పెంచడం 'ది పారడైజ్'కు ప్రత్యేక ఆకర్షణగా మారింది. నాని కెరీర్‌లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# అనుమాన పక్షి రిలీజ్ ట్రైలర్.. కొత్త డేట్ ఇదే..!

రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ హీరో, హీరోయిన్లుగా వస్తోన్న కామెడీ ఎంటర్‌టైనర్ అనుమాన పక్షి. ఈ చిత్రానికి విమల్‌కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని చిలక ప్రొడక్షన్స్ పతాకంపై రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబరు 25న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఇప్పటికే ఓ ట్రైలర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌ను ఆకట్టుకుంది. తాజాగా ఈ మూవీ రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గానే తెరకెక్కించినట్లు తెలుస్తోంది. మొదటి ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 18న రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ట్రైలర్‌లో కొత్త తేదీని రివీల్ చేశారు. కాగా.. ఈ మూవీలో ప్రిన్స్, రాశి, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, అజయ్ కీలక పాత్రల్లో నటించారు.

